గురువారం 19 సెప్టెంబర్ 2024

# తెలంగాణ గీతం


తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట, వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

**విలేకరులు కావలెను**

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834




## జమిలీ ఎన్నికల దిశగా
# అడుగులు



- 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- కేంద్ర కేబినెట్ ముందుకు రామ్‌నాథ్ కోవింగ్ కమిటీ సిఫార్సులు
- కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెబుతున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు
- త్వరలోనే బిల్లు పార్లమెంట్ ముందుకు వెళ్లే అవకాశం
- లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి
- ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది

-3లో



## ప్రతి ఒక్కరికి
# ఉపాధి అవకాశం

- కొత్త పాలసీని ప్రకటించిన రేవంత్
- 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు
- విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం.
- ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది
- ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు
- అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం
- పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు..
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం: రేవంత్

హైదరాబాద్

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎంఎస్ఎంఈ పాలసీ - 2024ని బుధవారం విడుదల చేశారు. 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. నూతన విధానాలు రూపకల్పన చేయకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా తెలంగాణ ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.' అని సీఎం పేర్కొన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఓటీఇలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రేవంత్ తెలిపారు. 'రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ఆవిష్కరించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు - మిగతా3లో



## పదిహేను రోజుల్లో
# నేల మట్టం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు
- నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని హైకోర్టు ఆదేశం
- కూల్చివేతలకు 15 రోజుల గడువు విధింపు
- బీఆర్ఎస్ కు రూ. 1 లక్ష జరిమానా

హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ హైకోర్టు పెద్ద షాకిచ్చింది. నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశించింది. కూల్చివేతలకు 15 రోజుల గడువు కూడా విధించింది. అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను - మిగతా3లో

## ప్రతి వారం పార్టీ కార్యాలయానికి
# మంత్రులు రావాల్సిందే



- టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం.. ఇకపై వారానికి రెండు సార్లు
- విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు
- ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచన

హైదరాబాద్

రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన - మిగతా3లో




# జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు

- కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు
- దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు
- ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే
- జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది"
- జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ ఘాటు రియాక్షన్


## అంకెలు ఎప్పుడూ
# అబద్ధం చెప్పవు

- కేసీఆర్ సాధించిన విజయాలు ఎప్పటికీ చెదిరిపోవు
- అన్ని రంగాల్లోనూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- జాతీయ సగటు కంటే అధిక తలసరి ఆదాయాన్ని నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని స్వయంగా కేంద్రమే పేర్కొంది
- అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలపారు అనడానికి ఇది నిరూపిస్తుంది



హైదరాబాద్

కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిన సంగతి తెలిసిందే. అన్ని రంగాల్లోనూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జాతీయ సగటు కంటే అధిక తలసరి ఆదాయాన్ని నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని స్వయంగా కేంద్రమే పేర్కొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో - మిగతా3లో



## కరోనాలో
# కొత్త వేరియంట్

- 27 దేశాలకు వ్యాప్తి
- కొత్తగా ఎక్స్ఈసీ వేరియంట్
- జర్మనీలో గుర్తింపు
- యూరప్ దేశాల్లో వ్యాప్తి

# జమిలీ ఎన్నికల దిశగా అడుగులు

**న్యూఢిల్లీ :** జమిలీ ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్న కేంద్రం మరో ముందడుగు వేసింది. ఈ అంశంపై గతంలో నియమించిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నివేదికను గతంలో రాష్ట్రపతికి కోవింద్ సమర్పించారు. ఇందులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానాలకు అనుకూలంగా సిఫారసులు చేశారు. తర్వాత పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై బిల్లు పెట్టి ఆమోదింప చేసుకుంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు సమాచారం. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను నేడు కేంద్ర మంత్రివర్గం ముందు ఉంచినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ఈ మేరకు బిల్లును కూడా ప్రవేశపెట్టవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది.



**కమిటీ సిఫార్సులు ఇవే...**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' కమిటీ ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన నివేదికను అందజేసింది. లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సిఫారసుల అమలును పరిశీలించేందుకు 'కార్యాచరణ బృందాన్ని' ఏర్పాటు చేయాలని కూడా కమిటీ ప్రతిపాదన చేసింది. ఏకకాల ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులను ఆదా చేయవచ్చని, తద్వారా అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని సూచించింది. వన్ నేషన్... వన్ ఎలక్షన్ ప్రక్రియతో ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయవచ్చునని, ఈ విధానం దేశ ఆకాంక్షలను సాకారం చేయడంలో తోడ్పడుతుందని అభిప్రాయపడింది. రాష్ట్ర ఎన్నికల అధికారులతో సంప్రదింపులు జరిపి ఎన్నికల సంఘం ఉమ్మడి ఎలక్టోరల్ రూల్, ఓటర్ ఐడీ కార్డులను సిద్ధం చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుండగా.. మున్సిపాలిటీలు, పంచాయతీల వంటి స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్లు నిర్వహిస్తున్నాయి. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ మొత్తం 18 రాజ్యాంగ సవరణలను సిఫారసు చేసింది. వీటిలో చాలా వరకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం లేదు. అయితే కొన్ని రాజ్యాంగ సవరణ బిల్లులకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలిపాల్సి ఉంది. వీటిని పార్లమెంటు కూడా ఆమోదించాల్సి ఉంటుంది.

**వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్**

కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు మొత్తం 32 పార్టీలు, ప్రముఖ న్యాయమూర్తులు సమర్థించారని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ పేర్కొంది. అయితే కాంగ్రెస్ పార్టీ సహా 15 పార్టీలు వన్ నేషన్.. వన్ ఎలక్షన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి.

# జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు

**ఢిల్లీ :** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ విమర్శించింది. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన విషయం విదితమే. దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ స్పందించింది. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావని పేర్కొంది. కేంద్ర ప్రతిపాదనను అంగీకరించడానికి ఎవరూ సిద్ధపడరని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. " జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు. కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు. దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే. జమిలి ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడవదు. జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది" అని ఖర్గే స్పష్టం చేశారు. అయితే.. ఆ పార్టీ విమర్శలపై బీజేపీ మండిపడుతోంది.



**త్వరలో పార్లమెంటులో బిల్లు..**


కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది.

**8 మంది సభ్యులతో కమిటీ..**

కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మరోసారి అమెరికాకు మోడీ ప్రధానిని కలుస్తానంటున్న బైడన్

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష పదవి కోసం ఓ రేంజ్ లో పోటీ జరుగుతోంది. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ .. కమలా దేవి హారిస్ ల మధ్య మాటల యుద్ధం కూడా ఓ రేంజ్ లో సాగుతోంది. తాజాగా డోనాల్డ్ ట్రంప్ మన దేశం ప్రధాని నరేంద్ర మోడీని అద్భుతమైన వ్యక్తి అంటూ ప్రసంశల వర్షం కురిపించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిచిగాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తానని చెప్పారు. అయితే ర్యాలీలో భారత్ వాణిజ్య విధానాన్ని ట్రంప్ విమర్శించారు.. అదే సమయంలో ప్రధాని మోడీని అద్భుతమైన వ్యక్తి అంటూ కొనియాడారు. వచ్చే వారం మోడీ తనను కలవడానికి వస్తున్నారని ట్రంప్ అన్నారు. వాస్తవానికి ట్రంప్ ఆ దేశ అధ్యక్షుడు కానప్పటికీ.. విదేశీ దేశాధినేతలను కలుస్తూనే ఉన్నారు. జూలైలో ఫ్లోరిడాలో హంగేరియన్ జాతీయవాద ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్‌ను కూడా కలిశారు. ఈ వారంలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోడీ డెలావేర్‌లోని విల్మింగ్టన్‌కు వెళ్తున్నారు. ఇది అధ్యక్షుడు జో బిడెన్ స్వస్థలం. క్వాడ్ సమావేశం కూడా ఇక్కడే జరగేటట్లు ప్రతిపాదించబడింది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని కిషిడా ఫుమియో కూడా హాజరుకానున్నారు. ఈ క్వాడ్‌లో భారతదేశం, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు సభ్యులు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న చైనా జోక్యాన్ని ఎదుర్కోవడానికి ఈ సంస్థ ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఈ క్వాడ్ సమితీ రూపశిల్పి. అధ్యక్షుడిగా ఇదే బిడెన్ చివరి శిఖరాగ్ర సమావేశం. ప్రధాని మోడీ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నారు. ముందుగా డెలావేర్‌లోని విల్మింగ్టన్‌కు చేరుకుని అక్కడ క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. దీని తరువాత.. ప్రవాస భారతీయుల సమాజ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొని అక్కడ ప్రసంగించనున్నారు. అనంతరం న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 22న ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఈ డయాస్పోరా ఈవెంట్ న్యూయార్క్ శివారులోని యూనియన్‌డేల్‌లో జరగనుంది.. ప్రధాని మోడీ పాల్గొనున్న ఈ సమావేశంలో పాల్గొనేందుకు ప్రవాస భారతీయులు 25,000 మందికి పైగా టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ౦ఎ, క్వాంటం కంప్యూటింగ్, సెమీకండక్టర్, బయోటెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో భారతదేశం.. జూ మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ప్రముఖ జూ కంపెనీల అధిపతులతో కూడా మోడీ సమావేశం కానున్నారు. 23వ తేదీన యూఎన్ సమ్మిట్ ఫర్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో మోడీ పాల్గొనున్నారు.




# ఈ నెల 21న ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణం!

ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియామకమయిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అతిషి కొత్తగా సీఎంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అయితే, ప్రమాణస్వీకారం తేదీని మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించలేదు. మరో వైపు కొత్త ప్రభుత్వంలో ఎవరికి కేబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. కేబినెట్‌లో పాత మంత్రులతో పాటు మరో కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలు సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తున్నది. షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒకరికి మరొకరికి అవకాశం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు సీఎం సానుకూలంగా లేరని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని భావిస్తున్నారు. రెండుబెర్తుల కేబినెట్ బెర్తుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు.



సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ కేటగిరిలో పోటీలో ఉన్నారు. ఎస్టీ కోటా నుంచి కులదీప్ కుమార్, విశేశ్ రవి, గిరీశ్ సోనీ బరిలో ఉన్నారు. గురువారం నాటికి మంత్రివర్గంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రపతి నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో శుక్రవారం నాటికి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సారి లెఫ్టినెంట్ గవర్నర్ సెక్రటేరియట్‌లోనే ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేస్తుందని భావిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన అతిషి నేతృత్వంలో ఢిల్లీ ప్రభుత్వ తొలి మంత్రివర్గంలో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అక్టోబర్ తొలివారంలో ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తున్నది. భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు. ప్రముఖంగా మహిళా సమ్మాన్ యోజనపై చర్చించనున్నారు. పథకం కోసం ఢిల్లీ సర్కారు బడ్జెట్‌లో రూ. 2వేలకోట్లు కేటాయించింది. ఈ పథకంలో ఢిల్లీలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1000 ఇవ్వాలని నిర్ణయించారు. ఉద్యోగం చేస్తున్నా.. ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్న వారికి పథకం వర్తించదు. అలాగే, ఢిల్లీ జల్‌బోర్డు బిల్లు మాఫీ సహా ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఆప్ పదేళ్ల పాలన తర్వాత సీఎంకు సైతం శాఖలు ఉండనున్నాయి. విద్య, పబ్లిక్ వర్క్స్‌తో పాటు పలు కీలకమైన శాఖలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇంతకు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ తన వద్ద ఏ ఒక్కశాఖను ఉంచుకోలేదు. కొంతకాలం జలమండలి బాధ్యతలు చూసినా.. ఆ తర్వాత మరొకరికి అప్పగించారు.

## కరోనాలో కొత్త వేరియంట్



యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి ఇప్పటికీ ఉనికిని చాటుకుంటూనే ఉంది. కోవిడ్–19 వైరస్ ఆ తర్వాత అనేక విధాలుగా రూపాంతరం చెంది, వేరియంట్లు, సబ్ వేరియంట్లుగా వ్యాపిస్తోంది. తాజాగా, కరోనాలో మరో కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఇది 27 దేశాలకు పాకడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కరోనా వేరియంట్ ను ఎక్స్ఈసీగా పిలుస్తున్నారు. దీన్ని మొట్టమొదట జర్మనీలో గుర్తించారు. ఇది యూరప్ దేశాల్లో విజృంభిస్తోందని... జర్మనీతో పాటు, బ్రిటన్, నెదర్లాండ్స్, డెన్మార్క్ దేశాల్లో ఈ కొత్త వేరియంట్ పాజిటివ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, కరోనా వైరస్ లోని ఇతర రకాలతో పోల్చితే ఎక్స్ఈసీ వేరియంట్ వ్యాప్తి చెందే వేగం తక్కువేనని నిపుణులు అంటున్నారు. చలికాలంలో దీని ప్రభావం అధికంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఒమిక్రాన్ వేరియంట్ పరంపరలోనిదే కాబట్టి, వ్యాక్సిన్ తో నివారించవచ్చని తెలుస్తోంది.

## జమ్మూకశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు...

భారత్ లో అత్యంత సమస్యాత్మక ప్రాంతం జమ్మూకశ్మీర్ లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కశ్మీర్ లోయలో ఇవాళ తొలి విడత పోలింగ్ జరుగుతోంది. పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 41.17 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా... తొలి విడతలో 24 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. 24 స్థానాల్లో 219 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరగనుంది. ఉగ్రవాద దాడుల నేపథ్యంలో, జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తనిఖీలు ముమ్మరం చేశారు.

## కేజ్రీవాల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయడంపై ఆప్ కీలక ప్రకటన

**నిన్న రాజీనామా లేఖను సమర్పించిన కేజ్రీవాల్**

**సీఎం అధికారిక నివాసాన్ని, సెక్యూరిటీని వదులుకోనున్న కేజ్రీ**

**ఆతిశీ సీఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం**



ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్ తన అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్నారు. కేజ్రీవాల్ వారం రోజుల్లో అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్నట్టు ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తెలిపారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కు నిన్న రాజీనామా లేఖను సమర్పించిన తర్వాత కేజ్రీవాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తనకు లభిస్తున్న అన్ని సదుపాయాలను తాను వదులుకుంటున్నానని చెప్పారని ఆయన వెల్లడించారు. సీఎం హోదాలో తనకున్న సెక్యూరిటీని కూడా వదులుకుంటానని, ఒక సాధారణ పౌరుల్లో ఒకరిగా జీవిస్తానని చెప్పారని అన్నారు. ఆయనపై ఇప్పటికే భౌతికదాడులు జరిగాయని... తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కేజ్రీవాల్ ను తాము కోరామని... అయితే తమ విన్నపాన్ని ఆయన అంగీకరించలేదని సంజయ్ సింగ్ తెలిపారు. "ఆరు నెలలు జైల్లో ఉన్నా. జైల్లో ఉన్నప్పుడు నన్ను దేవుడు కాపాడాడు. ఇప్పుడు కూడా దేవుడే కాపాడతాడు" అని తమతో కేజ్రీవాల్ చెప్పారని అన్నారు. అయితే, కేజ్రీవాల్ ఎక్కడుంటారనేది ఇంకా డిసైడ్ చేయలేదని చెప్పారు. మరోవైపు ఆతిశీ నేతృత్వంలో ఆప్ కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది.

## చోటా నేతలను రాహుల్ గాంధీపై ఉసిగొల్పుతున్నారు

**కాషాయ పార్టీపై హిమాచల్ సీఎం ఫైర్**




రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టూ ప్రకటనను హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీపై బీజేపీ తమ చోటా నాయకులచే అనుచిత వ్యాఖ్యలు చేయిస్తోందని ఆరోపించారు. సుఖ్వీందర్ బుధవారం సిమ్లాలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పంజాబ్ నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉండగా రవ్‌నీత్ సింగ్ రాహుల్ గాంధీని పొగుడుతూ పాటలు పాడేవారని గుర్తుచేశారు. ఎంపీ కాకుండానే ఇప్పుడు ఆయన బీజేపీ ప్రభుత్వంలో మంత్రి కాగానే రాజ్యసభ సభ్యత్వం కోసం బీజేపీ దృష్టిని ఆకర్షించేందుకు జాతీయ నేతపై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అదుపులో పెట్టాలని హితవు పలికారు. ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది కాషాయ పార్టీ రాజకీయ ఎత్తుగడలో భాగమేనని దుయ్యబట్టారు. కాగా, కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. కేంద్ర మంత్రి ఇంటి ఎదుట యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆందో ళన వ్యక్తం చేశాయి. బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ అన్నారు. విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు.

## అనిల్ అంబానీ కంపెనీ షేర్లకు రెక్కలు..

**రూ. లక్ష షేరుకు ఏకంగా రూ. 27 లక్షలు!**

**రిలయన్స్ పవర్‌కు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ నుంచి 500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టు**

**నాలుగున్నరేళ్ల క్రితం షేర్ ధర రూ. రూ. 1.13 మాత్రమే**

**అప్పర్ సర్క్యూట్‌ను తాకిన షేర్ ధర**

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ జాక్‌పాట్ కొట్టారు. ఆయన కంపెనీ రిలయన్స్ పవర్ కు అతిపెద్ద ఆర్డర్ వచ్చింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఈ–రివర్స్ ఆక్షన్ ద్వారా 500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టు లభించినట్టు రిలయన్స్ పవర్ ప్రకటించింది. ఆ ప్రకటన ఇలా వచ్చిందో లేదో.. రిలయన్స్ పవర్ షేర్లు పైకి ఎగబాకాయి. సోమవారం రిలయన్స్ పవర్ షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. ఆ రోజు రిలయన్స్ పవర్ షేర్ రూ. 30.30 వద్ద ప్రారంభమైంది. ఆర్డర్ అందుకున్న తర్వాత 31.32 రూపాయలకు చేరుకుంది. మంగళవారం కూడా ఇదే జోరు కొనసాగింది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే 31.51 రూపాయలకు చేరుకుంది. ఈ దెబ్బతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా లక్షాధికారులుగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కంపెనీ షేర్లు గత నాలుగున్నర సంవత్సరాలలో 2671 శాతం రాబడినిచ్చాయి. 27 మార్చి 2020న రిలయన్స్ పవర్ షేర్లు రూ. 1.13కి చేరాయి. నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడు ఒక్కో షేరు రూ. 31.32కి చేరింది.

# పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. . అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం పూర్తి చేసింది. దీనిపై మున్సిపల్ అధికారులు నోటీసు జారీ చేశారు. 99 ఏళ్ల పాటు ఆ భూమిని లీజుకు తీసుకుంది. ఏడాదికి గజానికి వంద రూపాయల ఒప్పందం కుదుర్చుకుందిఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. బీఆర్ఎస్ ఆఫీసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి



అనుమతులు తీసుకోకుండా పార్టీ ఆఫీసును కట్టారని, దానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు నోటీసులు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించాలని హైకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్ పార్టీ. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి 15 రోజుల్లోగా పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆఫీసు కట్టి ఐదేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇప్పుడు రెగ్యులరైజ్ చేయడానికి అనుమతులు ఏంటని ప్రశ్నించింది. ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. ఈ విషయాన్ని ఎందుకు వివాదం చేస్తున్నారో తెలీదన్నారు. ప్రభుత్వం వేసిన కౌంటర్‌లో మున్సిపల్ శాఖ అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదని ప్రస్తావించారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కాకుండా, పక్కనున్న కొంతమంది వ్యక్తుల భూములను సైతం తీసుకున్నారని పేర్కొంది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, చివరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి విలువ అక్షరాలు 100 కోట్లు రూపాయలుగా ఉంటుందని ఓ అంచనా.

# ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశం

-మొదటిపేజీ తరువాయి

గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు. రాష్ట్రంలో 65 ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. ఓఆఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఓఆఇలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది.' అని పేర్కొన్నారు.దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు చేసిన కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలని.. ప్రపంచంతో పోటీ పడేలా ఆయన ఆర్థిక విధానాలు తీసుకొచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. పీవీ ప్రధాని అయ్యాక సరళీకృత విధానాలు వచ్చాయని అన్నారు. 'విధానాల రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. యువతలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం కృషి చేస్తున్నాం. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో



పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తాం. వ్యవసాయ రంగంలో యువత ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయం అనేది దండగ కాదు.. పండగ అనేది మా ప్రభుత్వ నినాదం. రూ.18 వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చాం. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తాం. మూసీ నది వీక్షణకు పర్యాటకుల సంఖ్య పెరిగేలా అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ఎంతో మెరుగుపరుస్తున్నాం.' అని సీఎం వివరించారు.అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 1994-2004 మధ్య చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని, ఆ తర్వాత అధికారం చేపట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి దానిని కొనసాగించారన్నారు. మంచిపనులు ఎవరు ప్రారంభించినా.. వాటిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. 1960లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐడీపీఎల్ వల్ల రాష్ట్రంలో ఫార్మా రంగం వృద్ధి చెందిందని సీఎం పేర్కొన్నారు. మాధాపూర్ లాంటి చిన్న గ్రామం కూడా ఈ రోజున ప్రపంచానికి డెస్టినేషన్ గా మారిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఓపెన్ ఎకానమీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పుడు పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరిలా ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం వేగంగా అడుగులు వేస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నామని తెలిపారు. మూసీని కూడా ప్రపంచ పర్యాటకులు వచ్చి చూసేలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే అమెరికా, సౌత్ కొరియా వంటి దేశాల నుంచి సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు వస్తున్నాయని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఐటీఐలను మరింత టెక్నాలజీతో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, అందుకోసం రూ.2,400 కోట్లతో టాటా సంస్థతో కలిసి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నా.. వ్యవసాయరంగం మాత్రం ఇంకా వెనుకబడే ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రైతులకు రుణమాఫీ చేసినా వారి కష్టాలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కుటుంబంలో ఉన్నవారంతా వ్యవసాయాన్నే నమ్ముకోవద్దని, ఇతర రంగాల్లోకి కూడా రావాలని సీఎం సూచించారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేదే తమ విధానమన్నారు. ఈ ప్రభుత్వం గడీల మధ్య లేదని, అందరి సమస్యలను పరిష్కరించేందుకు సర్కారు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు

# రేషన్ కార్డులకు లైన్ క్లియర్

**వరంగల్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.అయితే కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ.2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.అలాగే 3.5 ఎకరాలలోపు తడి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్‌లో ఆదాయ పరిమితులు పరిశీలించామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రాష్ట్రంలోనూ పరిమితి పెంచాలా? తగ్గించాలా? ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా? అనేదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21న ఈ అంశంపై తుది నిర్ణయం రానుంది.ప్రస్తుతం తెలంగాణలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుండగా.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. అక్టోబర్‌లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిచనున్నారు.

## అంకెలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు..



-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం అత్యంత అద్భుతంగా అభివృద్ధి చెందిందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చెప్పిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి చెందింది అనడానికి ఇంతకన్న సాక్ష్యం ఏం కావాలని అడిగారు. కేవలం తొమ్మిదిన్నరేండ్లలో జాతీయ సగటు కంటే 94 శాతం అధిక తలసరి ఆదాయాన్ని తెలంగాణ రాష్ట్రం నమోదు చేసిందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలపారు అనడానికి ఇది నిరూపిస్తుందన్నారు. అంకెలు ఎప్పుడూ అబద్దాలు చెప్పవు.. కేసీఆర్ సాధించిన విజయాలు ఎప్పటికీ చెరిపేయలేరు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఈ లెక్కలు తానేదో చెప్పడం లేదని కేంద్ర ప్రభుత్వమే స్వయానా వెల్లడించిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**దళితులపై ఇంత కర్కశత్వమా..?**

**ఆ బిడ్డలే కాంగ్రెస్ సర్కార్‌కు ఘోరి కడుతరు..!**

దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు. బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు. మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలిచేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు. దీంతో మంత్రి నోరు మూయండని బాధితులను బెదిరించారు. సెక్యూరిటీ వారిని అడ్డుకున్నారు. న్యాయం కోసం వస్తే పట్టించుకోలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి వారం పార్టీ కార్యాలయానికి మంత్రులు రావాల్సిందే

-మొదటిపేజీ తరువాయి



సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు.

సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్ధాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

# కృష్ణా, కృష్ణయ్యలను నమ్ముకున్న బీజేపీ...

**హైదరాబాద్ :** నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్



టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# ఆదిబట్ల లడ్డూ కోరె జంగ్గాయ్య కైవసం

## శ్రీ చైత్యన్య యూత్ ఆధ్వర్యంలో గణనాధుడి నవరాత్రులు ఏర్పాటు
## వరుసగా నాలుగుసార్లు గణనాధుడి లడ్డూ కోరె జంగ్గాయ్య కైవసం
## గణ నాధుడి ఆశీస్సులు ఆదిబట్ల మున్సిపాలిటీ ప్రజలకు ఉండాలి

**ఆదిబట్ల18,తెలంగాణగీతం:** వినాయకుడి ప్రసాదం అంటే భక్తులందరికీ పరమ పవిత్రం.. ఆ లడ్డూ తింటే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. అందుకే గణనాథుడి ప్రసాదం కోసం భక్తులు ఎదురుచూస్తారు.ఎంత ధరైనా వెచ్చిస్తారు.ఇబ్రహీంపట్నం మండలం ఆదిబట్ల మున్సిపాలిటీలోని శ్రీ చైత్యన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మండపం వద్ద వరుసగా నాలుగు సార్లు వినాయకుడి చేతిలోని లడ్డూను కైవసం చేసుకున్న ఆదిబట్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరె జంగ్గాయ్య, మొదటి సారి 3లక్షల యాభై వేలు, రెండవ సారి 5లక్షల 50వేలు, మూడవ సారి 11లక్షల 60వేలు, నాలుగోవ సారి 5లక్షల ఒక్కవేయ్యి రూపాయలకు కైవసం చేసున్నట్లు శ్రీచైత్యన్య యూత్ అసోసియేషన్ కమిటీ మెంబర్లు తెలిపారు.ఈ సందర్భంగా కోరె జంగ్గాయ్య మాట్లాడుతూ...ఆదిబట్ల మున్సిపాలిటీలో శ్రీ చైత్యన్య యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాధుడు చాలా పవిత్రమైన స్వామి వారు గత నాలుగు సంవత్సరాలుగా గణనాధుడి లడ్డును కైవసం చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, స్థానిక గ్రామ పెద్దలు పల్లె గోపాల్ గౌడ్ సహాకారం ఉండాలని ఆదిబట్ల మున్సిపాలిటి ప్రజలకు ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు శ్రీ చైత్యన్య యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు. అనంతరం గణనాధుద డిని ఘనంగా ఊరేగింపుతో నిమర్జనం చేసారు.



# వెళ్ళిరా గణేశా



**ఇబ్రహీంపట్నం18తెలంగాణగీతం:** వినాయకుడి ప్రసాదం అంటే భక్తులందరికీ పరమ పవిత్రం.. ఆ లడ్డూ తింటే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. అందుకే గణనాథుడి ప్రసాదం కోసం భక్తులు ఎదురుచూస్తారు. ఎంత ధరైనా వెచ్చిస్తారు. గత రెండు సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 12వ వార్డు బృందావన్



కాలనీలోని శ్రీ సిద్ది వినాయక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నవరాత్రులు ఘనంగా జరిగాయి. కాలనీవాసులు అందరూ కలసి విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహీంచారు.చిన్న, పెద్ద తేడాలేకుండా గణపతి మండపం వద్ద భక్తి శ్రద్దలతో భజనలు ఆట పాటలు పాడారు. తొమ్మిది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విగ్నేశ్వరుడి చేతిలోని లడ్డులను వేలంపాట పాడారు. చివరకు కాలనిలోని బంద్రమోని రాజు సుహాసిని దంపతులు పెద్ద లడ్డును దక్కించుకోగా చిన్న లడ్డును జలెందర్ అనురాధ దంపతులు దకించుకున్నారు. అనంతరం ఆటటలతో గణనాదుడిని ఇబ్రహీంపట్నం పెద్దచెరువులో నీమర్జనం చేసారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల యాదగిరి, జెర్కొని రాజు,భూపాల్ రెడ్డి,నగేష్, భద్రమోని రాజు,దయచారి, నరసింహ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారాం మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారాం మండలాల్లో మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్ పర్యటించి సుమారు 40 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఏజెన్సీ ప్రాంతం అవ్వడం తో పోలీసులు భారీ బందోబస్తు మధ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా సీతక్క.ఎంపీ బలరాం నాయక్ లు మాట్లాడుతూ...వెనుకబడిన గంగారాం కొత్తగూడా మండలాలలో రోడ్డు లేని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. దేశ కోసం పాటుపడి న రాహుల్ గాంధీని చంపుతామని బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడటం శోచనీయం అని వాక్యాలు చేసిన ఎమ్మెల్యే పై బీజేపీ చర్యలు తీసుకొవాలని ,రాహుల్ గాంధీ కి ప్రధాని మోడీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ బీఆర్ ఎస్ పార్టీలు రెండు కూడా ఓకేటానని సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే బిఆర్ ఎస్ పార్టీ రాదాత్తం చేస్తుందని దేశానికి సేవ చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్న విషయం బిఆర్ ఎస్ గుర్తుంచుకోవాలని సూచించారు.అమరుల త్యాగల వలన తెలంగాణ రాష్టం ఏర్పడితే బోగాలను మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని అన్నారు.రాహుల్ గాంధీ పై బీజేపీ చేస్తున్న కుట్రల ను రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పై బీఆర్ ఎస్ కుట్రలను తిప్పికొడతామని రెండు పార్టీలను హెచ్చరించారు.మా ప్రజా ప్రభుత్వం అని అర్హులైన ప్రతి పేద వారికి న్యాయం చేస్తామని అన్నారు.

## కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

**కోదాడ :** సూర్యాపేట జిల్లా, కోదాడ లో వరదలు వచ్చి 17 రోజులు గడుస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి, ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని, అలాగే ఎడమ కాలువ కింద ఉన్న పంట పొలాలు నీరు లేక, 50 వేల ఎకరాలు ఎండిపోతున్నాయని, దీనికి కారణం, సాగర్ ఎడమ కాలువ గండి పూడ్చకుండ ఉండడంమే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వరదలతో బుడమేరు పొంగిపొర్లి గండ్లు పడితే, మూడు రోజుల్లో పూడ్చారని, కానీ తెలంగాణలో మాత్రం, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో.. కోదాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ పార్టీ మోర్చ నాయకులు మరియు రైతులు, ధర్నా చేపట్టారు.

# జానీ మాస్టర్ పై పోక్సో కేసు
# బీజేపీ మహిళా మోర్చా ఆందోళన

**హైదరాబాద్ :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదైంది. జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అలాగే అత్యాచారం కూడా చేశాడంటూ ఓ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ మూడు రోజుల కిందట పోలీసు లకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసి, కేసును నార్సింగి పీఎస్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం జానీమాస్టర్ పరారీలో ఉన్నాడు. నార్సింగ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే జానీ మాస్టర్ ప్రస్తుతం లడఖ్‌లో ఉన్నట్లు సమాచారం. రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రత్యేక బృందాలతో లడఖ్ బయలుదేరారు. మరోవైపు ఈ కేసులో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. అలాగే బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. అలాగే ఆమె నుంచి ఇప్పటికే సఖి, భరోసా బృందాలు తగిన వివరాలు సేకరించాయి. ఈ కేసులో మరిన్ని ఆధారాలు సేకరించేందుకు నార్సింగి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జానీ మాస్టర్ లడఖ్‌లో ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు బృందాలు అక్కడికి బయలుదేరాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. మైనర్‌గా ఉన్నప్పటి నుంచే బాధితురాలిపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాదు మతం మార్చుకుని , పెళ్లి చేసుకోవాలని బెదిరింపులకు కూడా పాల్పడినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు జానీ మాస్టర్‌పై చర్యలకు తెలుగు సినీ ఇండస్ట్రీ స్వరం పెంచుతోంది. ఇందులో భాగంగానే



బాధితురాలికి ఓ స్టార్ హీరో అండగా నిలబడ్డాడని తెలుస్తోంది. అంతేకాదు ఆమెకు మద్దతు పలుకుతూ సినిమా అవకాశాలు కల్పిస్తానని భరోసా కూడా ఇచ్చాడని సమాచారం. అలాగే ఇతర నిర్మాతలు కూడా బాధితురాలికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. కాగా ఇప్పటికే బాధితురాలి ఫిర్యాదును టాలీవుడ్ విచారణ ప్యానెల్ రికార్డు చేసింది. జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ప్యానెల్ అంటోంది. మరోవైపు జానీ మాస్టర్ కేసుకు సంబంధించి ఆందోళనలకు సిద్ధమవుతోంది బీజేపీ మహిళా మోర్చా. జానీని అరెస్ట్‌చేసి.. బాధితురాలికి న్యాయం చేయకపోతే పెద్దఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించింది. ఇది లవ్ జిహాదే అంటోంది బీజేపీ మహిళా మోర్చా. హిందూ అమ్మాయిని ట్రాప్‌చేసి.. మతం మారాలంటూ బెదిరించిన జానీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# దళితులపై ఇంత కర్కశత్వమా..?జూపల్లిపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ :** దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు.బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా?? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి? ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు.మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలిచేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు.

## తర్కగూడ లడ్డూను కైవసం చేసుకున్న ఏనుగు బుచ్చి రెడ్డి



**ఇబ్రహీంపట్నం18తెలంగాణగీతం:** వినాయకుడి ప్రసాదం అంటే భక్తులందరికీ పరమ పవిత్రం.. ఆ లడ్డూ తింటే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. అందుకే గణనాథుడి ప్రసాదం కోసం భక్తులు ఎదురుచూస్తారు. ఎంత ధరైనా వెచ్చిస్తారు. ఇబ్రహీంపట్నం మండలం తూర్కగూడ గ్రామంలోని నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని అందరూ కలసి విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహీంచారు.చిన్న, పెద్ద తేడాలేకుండా గణపతి మండపం వద్ద భక్తి శ్రద్దలతో భజనలు ఆట పాటలు పాడారు. తొమ్మిది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విగ్నేశ్వరుడి చేతిలోని పవిత్రమైన లడ్డును యూత్ అసోసియేషన్ సభ్యులు వేలంపాట పాడారు. ఈ వేలం పాటలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు బుచ్చి రెడ్డి మరియు కుమారుడు మాజీ ఎంపిటిసి భరత్ రెడ్డితో కలిసి 68000వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఆటటలతో గణనాదుడిని చెరువులో నీమర్జనం చేసారు.

## మంద సురేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



ఓ.యూ. విద్యార్థి నాయకుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తండ్రి మంద నరసింహ్మా ఇటీవల మృతి చెందడంతో ఇబ్రహీంపట్నం మండలం తూర్కగూడ గ్రామంలోని మంద సురేష్ నివాసనికి వెళ్ళి పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి.మంద నరసింహ్మా చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించి మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి),రంగారెడ్డి జిల్లా గ్రాథలయ శాఖ మాజీ చైర్మన్,శివ సాయి, వీరేష్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి:రామిరెడ్డి



**యాచారం18,తెలంగాణగీతం:** ప్రతిఒక్కరూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రామిరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఏయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో యాచారం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆవగహన సదస్సు ను ఏర్పాటు చేసారు. విద్యార్థులతో సంయుక్తంగా ర్యాలీ నిర్వహించాయి.ఈ సందర్భంగా హెచ్ఐవీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## ఎంఎస్ఎంఈ కొత్త పాలసీతో సామాజిక న్యాయం

**హైదరాబాద్ :** ఎంఎస్ఎంఈ కొత్త పాలసీ లో సామాజిక న్యాయం చేకూరుతుంది. దశల వారీగ ఎంఎస్ఎంఈ పెండింగ్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం జరిగిన ఎంఎస్ఎంఈ భేటీలో అయన పాల్గోన్నారు. భట్టి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీ లేదు.. ఇది మొదటిసారి ఓ చరిత్ర. ఎంఎస్ఎంఈ ల సమగ్ర అభివృద్ధికి కొత్త పాలసీ లో అన్ని అంశాలను పొందుపరిచారు? పాలసీ అద్భుతంగా ఉంది. రాష్ట్ర , ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి కొత్త పాలసీ దోహదపడుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ లను అభివృద్ధి చేయాలని మా నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్తాజ్ డెక్కన్ హోటల్ లో సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. సీఎం కొత్త పాలసీ తెచ్చారు. ఎంఎస్ఎంఈ కంపెనీ ల్లో టేక్ ఓవర్ ప్రమాదం లేదు. రాష్ట్రంలో కొత్త ఆవిష్కరణల కోసం మంత్రి శ్రీధర్ బాబు నిత్యం శ్రమిస్తున్నారని అన్నారు.